నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

మంగళవారం 7 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 7, 2023
VIKARABAD
పేజీలు : 12
PAGES

ప్రత్యేక గ్రామ పంచాయతీలతో తండాలకు మహర్దశ

గిరిజనులను ఓటు బ్యాంక్‌గానే చూసిన బీజేపీ, కాంగ్రెస్‌లు

మంత్రి సబితారెడ్డిని మరోసారి గెలిపించుకోవాలి

గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సత్యవతి రాథోడ్



నినాదాలు చేస్తున్న మంత్రులు సత్యవతి రాథోడ్, సబితారెడ్డి

## గిరిజనుల గోస తీర్చిన ఘనత కేసీఆర్‌దే

మహేశ్వరం, నవంబర్ 6: గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని గిరిజన, శిశు, సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడలో గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు గిరిజనులను ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజనులకు ఆత్మగౌరవాన్ని కల్పించడంతోపాటు పోడు భూముల పట్టాలను అందజేసి వారి గోస తీర్చారన్నారు. బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న సబితారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో స్వయం పాలనను అందించిన గొప్ప మనసున్న నేత సీఎం కేసీఆర్ అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గిరిజన తండాల్లో రోడ్లు, మంచి నీటి వసతులను కల్పించడంతోపాటు పంచాయతీలకు పక్కా భవనాలను నిర్మిస్తున్నామన్నారు. తనను మరోసారి గెలిపించి నియోజక వర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఆమె కోరారు.



## సకల వసతులతో సర్కార్ విద్య

### చదువులో రాణిస్తున్న గురుకులాల విద్యార్థులు

జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున 'రెసిడెన్షియల్స్'ను ఏర్పాటు చేసిన సర్కార్

మొత్తం 33 స్కూళ్లలో వేల మంది విద్యార్థులకు అందుతున్న విద్య

సకల వసతులు.. కార్పొరేట్ స్థాయిలో విద్య..

క్రీడలు, యోగా, ధ్యానం.. ఇలా అన్నింట్లోనూ తర్ఫీదు

ఏడాదికి ఒక్కో విద్యార్థిపై రూ. 1.30 లక్షలను ఖర్చు చేస్తున్న ప్రభుత్వం

ప్రభుత్వ సహకారంతో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడుతున్న గురుకుల విద్యార్థులు

గురుకుల విద్యాలయాలు చదువుకు నిలయాలుగా వెలుగొందుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయి. ప్రతి నిరుపేద విద్యార్థికీ నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ప్రైవేటు, కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వ విద్యలో అనేక సంస్కరణలను తీసుకొచ్చింది. పెద్ద ఎత్తున గురుకులాలను నెలకొల్పి పేద విద్యార్థులకు మేలు చేస్తున్నది. ఇందులోని విద్యార్థులకు సకల వసతులు కల్పించడంతోపాటు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నది. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 33 గురుకులాల్లో వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఒక్కో విద్యార్థిపై రూ.1.30 లక్షలను ప్రభుత్వం ఖర్చుచేస్తున్నది. ఇక్కడ బోధనే కాకుండా క్రీడలు, యోగా, ధాన్యం వంటి వాటిల్లోనూ శిక్షణ ఇస్తున్నారు. దీంతో గురుకులాల విద్యార్థులు పోటీ పరీక్షల్లోనూ రాణించి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారు. పాఠశాల విద్యతోపాటు ఇంటర్, డిగ్రీ కళాశాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చి బడుగు, బలహీన వర్గాలకు ఉన్నత విద్యను చేరువ చేసింది.

–వికారాబాద్, నవంబర్ 6(నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..



వికారాబాద్ మండలంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



యాలాల మండలంలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి..

## అదే జోరు..

లోపలి పేజీల్లో..

హుషారుగా గడపగడపకూ గులాబీ సేన ప్రచారం

బ్రహ్మరథం పడుతున్న జనం

బీఆర్‌ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు, సభలు నిర్వహిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. పార్టీ శ్రేణులు గడపగడపకూ వెళ్లి అభ్యర్థుల తరఫున ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీఆర్‌ఎస్ సర్కారు తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నది. అభ్యర్థులకు అడుగడుగునా జనం నీరాజనం పలుకుతున్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను స్వాగతిస్తూ కారు గుర్తుకే తమ ఓటు అని చెబుతున్నారు.

-న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



పరిగి పట్టణంలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి..



## 'అప్పా-మన్నెగూడ'కు ఎన్జీటీ గ్రీన్ సిగ్నల్

అభ్యంతరాలను తోసిపుచ్చిన హరిత ట్రిబ్యునల్

హైవేరోడ్ నిర్మాణానికి ఎంతగానో కృషి చేసిన చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి కృతజ్ఞతలు వెల్లువ

6